# కాలయాపన చేస్తున్న ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం

**-చర్చలు విఫలమైతే సమ్మెకు వెనుకాడం**
**-ఆర్ ఎఫ్ సి ఎల్ మజ్దూర్ యూనియన్ నాయకులు అంబటి**

అగ్ని ధార న్యూస్,( రామగుండం)

చర్చల పేరుతో ఆర్ ఎఫ్ ఎల్ యాజమాన్యం కాలయాపన చేస్తుందని ఆర్ ఎఫ్ సి ఎల్ మజ్దూర్ యూనియన్ నాయకులు అంబడి నరేష్ ఆరోపించారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం కార్మికుల సమస్యల పైన దాటవేత ధోరణి అవలంభిస్తుందని,యూరియా ఉత్పత్తికి కీలకం అయిన కార్మికులను విస్మరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.హైదరాబాద్ ఆర్ ఎల్ సి కార్యాలయంలో ఈ నెల 6న జరిగే చర్చలు సఫలం కావాలని ఆకాంక్షించారు.ఇప్పటికైనా ఆరోగ్య యాజమాన్యం స్పందించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో చట్ట బద్ద సమ్మెకు వెనుకాడబోమని తేల్చి చెప్పారు.విలేకరుల ఈ సమావేశంలో ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులు కొండ్ర రూపేష్, మారం తిరుపతి, గుడికందుల సతీష్, మనుక మధుకర్, తిప్పని రాంకీ, మద్రి శ్రావణ్,రావుల సురేష్,ఆవుల రాకేష్, మిట్ట వేణు, భైర రాకేష్, ఆకుల రమేష్, బండి అశోక్, పల్లె శ్రావణ్, సారం సంజీవ్ వెంగల శ్రీను, బొమ్మరవేని అనిల్, కనుకుట్ల హరీష్, ముచ్చర్ల సతీష్, పయ్యావుల శ్రీకాంత్, మేకల శ్రీను, హరీష్, మంద మల్లేష్ పాల్గొన్నారు.




# నిర్మాణం పూర్తి కాకుండానే కూలిన బ్రిడ్జి

**- పునః నిర్మాణం చేపట్టాలి.**
**-అక్రమ టోల్ గేట్ ను తొలగించాలి.**
**- వాగులో తాత్కాలిక బి.టి రోడ్డు వేయాలి.**
**-సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ డిమాండ్.**

అగ్నిధార న్యూస్,( రామగుండం):

పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మధ్య ఓడేడ్, గర్మిళ్ళపల్లి మధ్యలో మానేర్ వాగు పై బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండు జిల్లాల ప్రజలకు వాహన దారులకు సౌకర్యం కొరకు ప్రారంభమైన వంతెన నిర్మాణం పూర్తి కాకుండానే గత ఏడాది వర్షాకాలంలో కూలిపోయిందని, కూలీ పోయిన వంతెన ను పునః నిర్మాణం చేపట్టే విధంగా జిల్లా మంత్రి వర్యులు రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. నిర్మాణం లో ఉన్న వంతెన కూలి పోవడం వల్ల రెండు జిల్లాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటీవలే మానేరు కొంత మంది వ్యక్తులు అక్రమంగా ఏర్పాటు చేసిన టోల్ గేట్ ను జిల్లా కలెక్టర్ తొలగించడం ప్రజలు, వాహన దారులకు ఆర్థిక దోపిడీ నుండి విముక్తి కల్పించడాన్ని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి వంతెనను పునః నిర్మాణం చేసేవరకు వాగులో తాత్కాలిక బి.టి రోడ్డు ను వేసి రెండు జిల్లాల ప్రజలకు వాహన దారులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కూలిన బ్రిడ్జిని పునః నిర్మాణం చేపట్టాలని



ఆయన ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.

# ఎల్ఆర్ఎస్ చెల్లించేవారికి రాయితీ

అగ్నిధార న్యూస్ కమాన్ పూర్

కమాన్ పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఎల్ ఆర్ ఎస్ కట్టేవారికి 25 శాతం ప్రభుత్వం రాయితీ కల్పించిందని మండల ఎంపీ ఓ కాటం భాస్కర్ తెలిపారు. ఈ మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామ కార్యదర్శి ఎల్ఆర్ఎస్ లబ్ధిదారులచే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ కట్టుకునే వారికి ప్రభుత్వం 25% రాయితీ కల్పించిందని అట్టి అవకాశాన్ని ఎల్ ఆర్ ఎస్ కట్టేవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా ఎల్ఆర్ఎస్ వారికీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఎల్ఆర్ఎస్ రుసుమును మీ సేవ ఆన్లైన్ ద్వారా మాత్రమే చెల్లించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ గ్రామ కార్యదర్శి కానుగంటి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు క్రీడా పోటీలు

అగ్నిధార న్యూస్ కమాన్ పూర్

కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామంలో మహిళలకు సోమవారం మహిళలకు క్రీడా పోటీలను నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రొంపికుంట పాఠశాలలో క్రీడలను అంగన్వాడి టీచర్ శారద ఆధ్వర్యంలో క్రీడలను నిర్వహించారు. ఇందులో కబడ్డీ, మామిడి తోరణాలు, రన్నింగ్, మ్యూజికల్ చైర్, సూది పరుగు, వంటి క్రీడలను నిర్వహించడం జరిగింది. విజేతలకు ఈనెల 7న రొంపిగుంట గ్రామంలో వివిధ శాఖల అధికారులు అంగన్వాడి జిల్లా పిడి వేణుగోపాల్, తహసిల్దార్ వాసంతి, గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాద్, ఎస్సైలు కొట్టే ప్రసాద్, మరియు రవళి, ఎంపీడీవో గంగాల లలిత లా చేతులమీదుగా బహుమతులు అందజేయడం



జరుగుతుందని శారద తెలిపారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ...

అగ్నిధారన్యూస్

సుల్తానాబాద్, రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు. మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్ లోని రంగినేని గార్డెన్స్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు శ్రీనిత్, తరుణ్, అభిరామ్, శ్రేయాన్, మైత్ర వరుణ్ లు కటా విభాగంలో గోల్డ్, సిల్వర్ , బ్రాంజ్ మెడల్స్ సాధించారు వీరిని పాఠశాల చైర్మన్ మాటేటీ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ లు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని, తమ స్వీయ రక్షణ,ఆత్మ రక్షణకు తోడ్పడుతుందని అన్నారు.



# మృతుని కుటుంబానికి పరామర్శ

**-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్**



అగ్ని ధార న్యూస్,( రామగుండం):

బసంత్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గద్దెల మహేందర్ హార్ట్ ఎటాక్ తో ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజు ఠాకూర్ పరామర్శించారు . ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

**-సింగరేణి ఆర్జీ1 సేవా అధ్యక్షురాలు అనిత**



అగ్ని ధార న్యూస్,( రామగుండం):

సింగరేణి సేవ ఆధ్వర్యంలో ఈ నెల 8న మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ తెలిపారు.సోమవారం సింగరేణి ఆర్జీ వన్ జిఎం కార్యాలయం లో మహిళా ఉద్యోగులు,సేవా సమితి శిక్షకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 6న మధ్యాహ్నం 3గంటలకు స్థానిక జియం కాలని గ్రౌండ్ గోదావరికళా ప్రాంగణం లో సింగరేణి మహిళా ఉద్యోగులు,గృహిణులు,మహిళలలు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహిస్తామని,8న ఉదయం. 10 గంటలకు స్థానిక ఆర్.సి.ఓ.ఎ క్లబ్ లో అత్యుత్తమ సేవలందించిన మహిళలకు సన్మానం,మహిళలచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటల పోటిలలో గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రధానం ఉంటుందని వెల్లడించారు.మహిళలు అధిక సంఖ్యలో హాజరై ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో డిజియం పర్సనల్ కిరణ్ బాబు, సీనియర్ పి.ఓ హన్మంతరావు, సేవా జాయింట్ సెక్రటరి బినా సింగ్, ఎ.ఐ.టి.యు.సి ప్రతినిది పద్మ,కో-ఆర్డినేటర్లు తిరుపతి, రవికుమార్ పాల్గోన్నారు.

# మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

**-ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ డిమాండ్.**

అగ్ని ధార న్యూస్,( రామగుండం):

పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు ప్రత్యేక పార్థనలు చేసుకునేందుకు వీలుగా మసీదుల వద్ద ఈనెల 2 నుంచి 30వ తేదీ వరకు సంబందించిన అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఉపాధ్యక్షులు కోమ్మ చందు యాదవ్, రేణికుంట్ల నరేంద్ర అధికారులను ఒక ప్రకటనలో కోరారు. **అనంతరం మాట్లాడుతూ** రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మున్సిపల్, వైద్యఆరోగ్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అగ్నిమాపక శాఖల అధికారులు మసీదుల వద్ద పారిశు ధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని, తెల్లవారుజామునే ముస్లిం సోదరులు మసీదులకు వెళ్లి నమాజ్ చేస్తారని, వారికి ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని, తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. అదే విధంగా అగ్నిమాపక అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రార్థనలు ఆచరించే ఉపాధ్యాయులు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులు గంట ముందే కార్యాలయాల నుంచి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలన్నారు.

# నూతన దంపతులకు ఆశీర్వదం

**సమతా సైనిక దళ్, నేతకాని సంఘం నాయకులు.**

అగ్నిధారన్యూస్ ,(జైపూర్):

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామంలో సోమవారం జరిగిన జైపూర్ మాజీ ఎంపీటీసీ రామటెంకి లింగస్వామి గోవింద లక్ష్మి ల వివాహ మహోత్సవ వేడుకలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, పెద్దపల్లి జిల్లా సమతా సైనిక దళ్ నాయకులు, నేతకాని మహర్ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన దంపతులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ మహోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, పిల్లాపాపలతో, సుఖ సంతోషాలతో ,పది కాలాలపాటు చల్లగా వర్ధిలుస్తూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం నాయకులు కలాలి నరసయ్య, గోమాస రాజం, కలాలి భీమయ్య, గోదారి లింగన్న, జాడి రమేష్, గుమాస శ్రీనివాస్, సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాధ్, చీమల ఆనంద్, జిమ్మిడి శాంతి కుమార్, గూడూరి లవన్ కుమార్, పెళ్లి కుమారుడి అన్న రామటెంకి తిరుపతి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

